
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 1 డిసెంబర్ 2023
5
కాకినాడ



వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం


సదస్సులో మాట్లాడుతున్న భళ్లమూడి

స్థానిక పద్మనాభ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గురువారం వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో వినియోగదారుల చట్టం 2019పై అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో వినియోగదారులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఉపాధ్యాయులు సాయిరోహిణి, వి.సుశీల, మధుకుమారి, టివి.రాఘవమ్మ, హర్ష ఆర్‌వి.కనకలక్ష్మి, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.

నష్టాల్లో వ్యవసాయ రంగం

- ప్రభుత్వ చేతగాని తనమే కారణం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- కాకినాడ జిల్లాలో ప్రవేశించిన యువగళం

ప్రజాశక్తి - తాళ్లరేవు, ముమ్మిడివరం

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి చేతగాని పాలన కారణంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగం నష్టాల ఊభిలో కూరుకుపోతుంది టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. 213వ రోజు యువగళం పాదయాత్ర గురువారం సుంకరపాలెం క్యాంపు సైటు నుంచి ప్రారంభమైంది. లోకేష్‌ను పటవల గ్రామ రైతులు ఈ సందర్భంగా కలిశారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. నాలుగున్నరేళ్లుగా వ్యవసాయ పంటలకు మద్దతు ధర లభించట్లేదని ఆయన వద్ద వాపోయారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. రైతుల ఆత్మహత్యల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటల బీమా పథకాలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అధికారంలోకి వస్తే రైతులందర్నీ ఆదుకుంటామన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకూ ఏటా రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. మధ్యాహ్నం కోరంగిలో శెట్టిబలిజ సామాజికవర్గం ప్రతినిధులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. లచ్చిపాలెం గ్రామస్తులు కలిసి సమస్యలను ఏకరువు పెట్టారు. ఇంజరం రోడ్డులో వంతెన తూరల్లో చెత్త పేరుకుపోవడం వల్ల సాగునీరు అందక 13 గ్రామాలు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై జగన్ స్పందించారు. జగన్ అండ్ కోకు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. కనీసం కాలువల పూడిక కూడా తీయలేని స్థితిలో ప్రభుత్వం ఉండటం శోచనీయమన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఇంజరం వంతెన నిర్మాణంతో పాటు శాశ్వత ప్రాతిపదికన తూరలు ఏర్పాటుచేస్తామన్నారు. అనంతరం బాపనాపల్లి గ్రామస్తులు ఆయన్ని కలిశారు. రహదారులు ఛిద్రంగా మారాయన్నారు. కనీసం నడిచేందుకు కూడా వీలులేకుండా ఉన్నాయని ఆయనకు తెలిపారు. ఇళ్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో పునాదుల్లోనే ఆగిపోయాయని తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ గుంతల్లో రోడ్లు వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పి.మల్లవరం గ్రామస్తులు లోకేష్‌కు సమస్యలపై వినతిపత్రం అందించారు. జిఎస్‌పిసి హామీలు అమలు చేయట్లేదన్నారు. గ్రామంలో గ్రంథాలయం, 50పడకల ఆసుపత్రిని నిర్మించాలని, అంబులెన్సు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఒఎన్‌జిసి రూ.50వేలు సాయం అందించేలా చూడాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఒఎన్‌జిసితో చర్చించి హామీల అమలుకు చర్యలు తీసుకుంటామని లోకేష్ వారికి తెలిపారు. పలువురు నిరుద్యోగులు ఆయన వద్ద సమస్యలు ఏకరువు పెట్టారు. రియలయన్స్, జిఎస్‌పిసి, ఒఎన్‌జిసి కంపెనీలు ఉన్నా ఇక్కడ నిరుద్యోగులకు అవకాశం కల్పించట్లేదన్నారు. లోకేష్ స్పందిస్తూ... జగన్‌కు కమీషన్లపై ఉన్న శ్రద్ధ పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనపై లేదన్నారు. చంద్రబాబు తెచ్చిన కంపెనీలను జె ట్యాక్స్ కోసం వేధించి తరిమేశాడన్నారు. లక్షలాది ఉద్యోగాలు కల్పించే ఫ్యాక్స్ కాన్, లులూ, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయన్నారు. తాము అధికారంలోకొస్తే తాళ్లరేవులోని కంపెనీలతో మాట్లాడి ఉద్యోలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుద్యోగులకు రూ.3వేల భృతి అందిస్తామన్నారు. ప్రతి ఏటా జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. అలాగే ఇసుక నావ కార్మికులు, భవన నిర్మాణ రంగ కార్మికులు, వడ్రంగి మేస్త్రీలు, ఇతర చేతివృత్తుల వారి సమస్యలను ఆయన విన్నారు. తాళ్లరేవులో ఫిష్ ఆంధ్ర పేరుతో ఏర్పాటు చేసిన సర్కారు వారి చేపలు దుకాణాన్ని పరిశీలించారు. డిగ్రీలు, పీజీలు చేసిన వారిలో జగన్ చేపల దుకాణాలు, మటన్ మార్టులు పెట్టిస్తున్నాడని విమర్శించారు.


దళితుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరిస్తున్న లోకేష్

తాళ్లరేవులో ఘన స్వాగతం

తాళ్లరేవులో నారా లోకేష్‌కు ఘన స్వాగతం లభించింది. రవి జూనియర్ కళాశాల నుంచి విద్యార్థులతో కలిసి ఆయన కొంత దూరం పాదయాత్ర చేశారు. జార్జి పేట వై.జంక్షన్, పి.మల్లవరం జంక్షన్, జైభీమ్‌పేట వద్ద నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. హారతులు పట్టారు. తాళ్లరే సంతపేట సెంటర్లో కంచర్ల లక్ష్మోజి, మాజీ సర్పంచ్ వాసనశెట్టి శ్రీనివాస్, ఎంపిటిసి మాజీ సభ్యులు గంజా సూరిబాబు ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికారు. సీతారాంపురం వద్ద టేకుమూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో మహిళలు హారతులిచ్చారు. గుడ్డివాని తూము సెంటర్ వద్ద గాడి మొగ గ్రామ కమిటీ కన్వీనర్ సంగాడి కామేశ్వరరావు, మల్లాడి వరదరాజు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు ఈశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆయన వెంట టిడిపి అమలాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి గంటి హరీష్ మాథూర్, మాజీ ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు, జనసేన నాయకులు పితాని బాలకృష్ణ, కందుల దుర్గేష్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఎంఎల్‌ఎ బుచ్చయ్య చౌదరి తదితరులున్నారు.


తాళ్లరేవులో గజమాలతో స్వాగతం


కల్లుగీత కార్మికులతో లోకేష్


జెసికి వినపతిపత్రం ఇస్తున్న అఖిలపక్షం ప్రతినిధులు

నిరసన తెలిపే హక్కుని కాపాడాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో జెసి ఇలాక్కియాకి వినతి

ప్రజాశక్తి - కాకినాడ

రాజ్యాంగం కల్పించిన నిరసన తెలియజేసే హక్కుని కాకినాడ కలెక్టరేట్ వద్ద కొనసాగించాలని కోరుతూ కాకినాడ అఖిల పక్ష నాయకులు జాయింట్ కలెక్టర్ ఇళక్కియాకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 2021 డిసెంబర్ నెలలో ఏ రాజకీయ పార్టీకి, ఏ ప్రజా సంఘానికి సమాచారం ఇవ్వకుండా కాకినాడ ఆర్‌డిఒ తూతూ మంత్రంగా సమావేశం నిర్వహించి ధర్నా చౌక్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ర్యాలీలు, ధర్నా లను నిషేధిస్తూ తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటిని రాష్ట్ర హైకోర్టు కొట్టి వేసిన తర్వాత కూడా కాకినాడ కలెక్టరేట్ వద్ద నిషేధ ఉత్తర్వు లను అనధికారికంగా అమలుచేస్తూ ప్రజా సంఘాల నాయకులను, రాజకీయ పార్టీల నాయకులను నిర్బంధిస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో జిల్లా ఎస్‌పిని కలవగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే క్రింది స్థాయి పోలీసు అధికారులు మాత్రం చట్ట ధిక్కరణకు పాల్పడడం, హైకోర్టు ఆదేశాలను, రాజ్యాంగం కల్పించిన నిరసన తెలియజేసే హక్కును కాలరాస్తు వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. అధికార పార్టీకి ఎటువంటి ఆటంకాలు లేవని, స్వేచ్ఛగా ర్యాలీలు, నిరసనలు నిర్వహిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీలకు, ప్రజా సంఘాల కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని వివరించారు. కలెక్టరేట్ వద్ద నిరసన తెలియచేసేలా చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు దువ్వా శేషబాబ్జి, పప్పు ఆది నారాయణ, నరాల శివ, పిట్టా వరప్రసాద్, రాయుడు మోజెస్, గదుల సాయిబాబు, చెక్కల రాజ్ కుమార్, మలకా రమణ, తోకల ప్రసాద్, తాళ్లూరి రాజు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, చంద్రమళ్ల పద్మ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి మామిడాడ క్రీడాకారిణి ఎంపిక

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలో జి.మామిడాడకి చెందిన బి.విజయదుర్గ డిసెంబర్ 3 నుంచి 10 వరకు పంజాబ్ రాష్ట్రం లుధియానాలో జరిగే 73 వ జాతీయ స్థాయి సీనియర్స్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా జట్టుకు ఎంపికైనట్లు మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి తెలిపారు. చిత్తూరులో జరిగిన సీనియర్స్ జాతీయ కోచింగ్ క్యాంపునకు ఎంపికై శిక్షణా శిబిరంలో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిందని అన్నారు. విజయ దుర్గను మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.గౌరి శంకర్ రెడ్డి, గ్రామ వ్యాయామ ఉపాధ్యాయులు, పూర్వ క్రీడాకారులు అభినందించారు.

కల్వర్టును ప్రారంభించిన జనసేన ఇన్‌ఛార్జ్

ప్రజాశక్తి - పిఠాపురం(గొల్లప్రోలు)

మండలంలోని దుర్గాడ గ్రామంలో జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్ సొంత నిధులతో నిర్మించిన కల్వర్టులను జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి కాలనీలో డ్రయినేజీపై కల్వర్టులు లేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరన్నారు. డ్రయినేజీ సమస్యలను జనసేన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన శ్రీనివాసు రూ.50 వేలు ఖర్చు కల్వర్టును నిర్మించడం అభినందనీయమని అన్నారు. జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజాహిత కార్యక్రమాలను సాయిప్రియ సేవా సమితి ద్వారా గత 15 సంవత్సరాల నుంచి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాసు, తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, పిల్లా శ్రీధర్‌లను కాలనీ ప్రజలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి కిరణ్, జనసేన ఆర్గనైజింగ్ కార్యదర్శి నల్లం వాసు, పిల్లా శివశంఖర్, మాదేపల్లి శ్రీనివాసు, సారిపల్లి నాగేశ్వరరావు, నక్కా బద్రీ, తదితరులు పాల్గొన్నారు.

వన సమారాధన

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఉ ప్పంపాలెం గ్రామంలో దాసరి అచ్చిదొర వ్యవసాయ క్షేత్రంలో గురువారం ఘనంగా వన సమరాదన నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరై యాత్రికులు వనభోజనాన్ని స్వీకరించారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

-గోడపత్రిక ఆవిష్కరణలో ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు ప్రసాద్ రాజు పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ ఏడాది డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో కాకినాడలో జరగనున్న ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు, జెఎన్‌టియుకె విసి డాక్టర్ జివిఆర్ ప్రసాద్ రాజు పిలుపునిచ్చారు. స్థానికంగా గురువారం రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆయన ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ కేంద్రంగా జరుగుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1970లో ఏర్పడిన భారత విద్యార్థి సమాఖ్య(ఎస్‌ఎఫ్‌ఐ) 53 ఏళ్ల చరిత్రలో కాకినాడ నగరంలో మొదటిసారిగా రాష్ట్ర మహాసభలు నిర్వహించుకునేందుకు సిద్ధమైందని అన్నారు. దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్‌ఎఫ్‌ఐ గుర్తింపును సాధించిందని తెలిపారు. డిసెంబరు 27, 28, 29 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభల్లో విద్యాభిమానులు, విద్యావేత్తలు, మేథావులు సహకరించాలని, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే ఎస్‌ఎఫ్‌ఐ నాయకత్వానికి కాకినాడ జిల్లా విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. వరహాలు, ఎమ్.గంగా సూరిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.రాజా, నాయకులు వై.భాస్కర్ పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న విసి ప్రసాద్‌రాజు, ఎంఎల్‌సి ఐవి


విద్యార్థులతో యాజమాన్యం ప్రతినిధులు

జాతీయస్థాయికి శారదా స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - అన్నవరం

జాతీయ స్థాయి లో జరిగే బాల్ బ్యాడ్మిం టన్ పోటీలకు అన్నవరం శారద స్కూల్ విద్యార్థులు ఎంపిక య్యారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా కేశవరావుపేటలో జరిగి న స్కూల్ గేమ్స్‌లో బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు అండర్ 14, 17, 19 విభాగంలో తూర్పు గోదావరి తరపున శారదా విద్యార్థులు అండర్ 14 విభాగంలో జి.నవీన్, జి.బాలాజీ, డిడిటివిఎస్.ప్రసాద్, అండర్ 17 విభాగంలో ఎన్ఎస్ఎస్.వినయ్, అండర్ 19 విభాగంలో జి.సంపత్ కుమార్ పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో జి.నవీన్, అండర్ 17 విభాగంలో ఎన్ఎస్ఎస్.వినయ్ జాతీయస్థాయికి సెలక్ట్ అయ్యారు. ఆయా విద్యార్థులను శారద స్కూల్ కరస్పాండెంట్ కె.కృష్ణ వర్మ, ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్, పిఇటిలు సూరిబాబు, శీనివాస్, పాల్గొన్నారు.

అరటితోటల్లో అడవి జంతువు సంచారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని ఎర్రవరం గ్రామానికి చెందిన రాయి అప్పలరాజుకు చెందిన అరటి తోటలో గత మూడు రోజులుగా గుర్తుతెలియని అడవి జంతువు సంచరించి అరటి చెట్లను ధ్వంసం చేస్తుంది. జంతువు పాదముద్రలు పెద్దగా ఉండడంతో రైతులు భయాందోళనకు గురై అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. ఈ మేరకు గురువారం ఏలేశ్వరం రేంజ్ ఆఫీసర్ దుర్గా సాయిప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పాదముద్రలు సేకరించి సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రాత్రి సమయాల్లో పొలాల్లోకి వెళ్ళొద్దని హెచ్చరించారు. పాదముద్రలు, అరటి చెట్లపై గీసిన కాలి గోర్లు గుర్తులను బట్టి అడవి జాతికి చెందిన 'ఐనా' అనే జంతువు కానీ, చిరుతపులి గాని అయి ఉండే అవకాశం ఉందన్నారు. ఈ పర్యటనలో డిఆర్‌ఓ జాన్సన్, బీట్ ఆఫీసర్లు మీనాక్షి, మూర్తి ఉన్నారు.


పరీక్షిస్తున్న అటవీ శాఖ అధికారులు(ఇన్‌సెట్‌లో జంతువు ముద్రలు)

బాల్య వివాహాలు నిరోధించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

బాల్యవివాహాలను నిరోధించాలని, బాలికలను ఉన్నతంగా చదివించాలని, ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని ఐసిడిఎస్ సిడిపిఓ మాధవి అన్నారు. మండల మహిళా సమాఖ్యలో ఎపిఎం సన్యాసిరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా సమాఖ్యలోని యానిమేటర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ లింగ ఆధారిత వివక్షతపైన, బాల్యవివాహాలు నిరోధించడంపై అవగాహన పెంచాలన్నారు. సమావేశానంతరం బాల్యవివాహాల నిరోధంపై జండర్ ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఎంఇఒలు మంగాదేవి, ఉమ, సూపర్‌వైజర్‌లు నిభావాణి, లలిత నిర్మల, సత్య నళిని, సిసిలు కామేశ్వరరావు, రఘురాం, మహాలక్ష్మి, వెంకటేష్, పాల్గొన్నారు.

ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంపిక

ప్రజాశక్తి - శంఖవరం


జ్యోతుల శ్రీనివాస్


మేకల కృష్ణ

యోగా భారత్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా సామాజిక వేత్త జ్యోతుల శ్రీనివాస్, కార్యదర్శిగా సామాజిక కార్యకర్త మేకల కష్ణ ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో యోగ భారత్ ఫౌండేషన్‌ను ప్రముఖ యోగ గురువు జ్యోతుల నాగేశ్వరరావు స్థాపించారు. ఈ నేపథ్యంలో యోగాను గ్రామీణ ప్రాంతాలలో కూడా సాధన చేసే విధంగా ప్రోత్సాహిస్తున్న వీరిని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంపికయ్యారు. యోగ భారత్ ఫౌండేషన్ గత 15ఏళ్ళుగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జ్యోతుల శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో ఇప్పటికే పలు ప్రాంతాల్లో యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కరోనా కాలంలో యోగ శిక్షణ తరగతులను ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ జ్యోతుల నాగేశ్వరరావు జూమ్ యాప్ ద్వారా నిర్వహించారు.

కార్టూ'నిజం'



చివరికి మనం.. అడ్రస్ లేకుండా పోతామేమో సార్..!!!

హామీల అమలు ఘనత జగన్‌దే

ప్రజాశక్తి - కరప, కాజులూరు


కరపలో జెండాను ఆవిష్కరించిన రమాదేవి

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని జడ్‌పిటిసి, ఎంపిపిలు యాళ్ల సుబ్బారావు, పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు అన్నారు. గురువారం ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పంచ్ కానూరి రమాదేవి హరిబాబు అధ్యక్షతన ఎపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గొర్రిపూడిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చీకాల అప్పల రాజు, చింతా ఈశ్వరరావు, కాదా వెంకటేశ్వరరావు, పుణ్యమంతుల సింహాద్రమ్మ, జల్దాని యేసు గంగాధరరావు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కాజులూరు రెండవ సచివాలయ పరిధిలో సర్పంచ్ దండంగి సరోజినీ చిన్నారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు గుబ్బల యేసు రాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకట సుబ్బారావు, ఎంపిపి మాత భారతి మురళి, సర్పంచ్‌లు నరాల సుబ్బరాజు, గుంటూరి అప్పారావు, వైస్ ఎంపిపి రేఖాడి విజయ ఫణీంద్ర, సహకార సంఘ అధ్యక్షులు రేమల చిట్టియ్యదొర, పాల్గొన్నారు.

అమెరికన్ సామ్రాజ్యవాదమే యుద్ధాలకు కారణం

ప్రజాశక్తి -కాకినాడ

ఆధునిక సమాజంలో జరుగుతున్న యుద్ధాలకు కారణం అమెరికన్ సామ్రాజ్యవాదమే అని ఎల్‌ఐసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పి. సతీష్ అన్నారు. కాకినాడ యుటిఎఫ్ హోంలో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 'సామ్రాజ్యవాదం - యుద్ధోన్మాదం' అనే అంశంపై గురువారం సదస్సు జరిగింది. మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సతీష్ మాట్లాడుతూ మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు జరిగిన నేపథ్యం, తదనంతరం నానాజాతి సమితి, ఐక్యరాజ్యసమితి ఏర్పడిన పరిస్థితులను వివరించారు. 2వ ప్రపంచ యుద్ధకాలంలో రష్యన్ సోషలిస్టు ప్రభుత్వం, ప్రజలు చేసిన త్యాగంతోనే ప్రపంచ శాంతి ఏర్పడిందన్నారు. 1991 తరువాత యుఎస్ఎస్ఆర్ కూలిపోయాక అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఎదురు లేకుండా పోయిందన్నారు. అమెరికన్ ఆయుధ వ్యాపారుల లాభాల కోసమే యుద్ధాలు, యుద్ధ వాతావరణం కల్పించబడుతుందన్నారు. ఇటీవల జరిగిన ఉక్రెయిన్ రష్యా యుద్ధం గాని, తాజాగా పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మారణహోమానికి గాని కారణం అమెరికన్ సామ్రాజ్యవాదమే అన్నారు. నేడు ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న ఉద్యమాల్లో ప్రజలు, ప్రజా సంఘాలు భాగస్వాములు కావాలన్నారు. సదస్సుకి ముందుగా గురజాడ కథానికలను రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు పిఎస్ ప్రకాశరావు పరిచయం చేశారు. నేటికీ సమాజంలో రుగ్మతలు తొలగించడానికి గురజాడ అవసరం ఉందన్నారు. ఆయన రచనలను అధ్యయనం చేయాలన్నారు. ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతి నెలా జరుగుతున్న సదస్సులో అభ్యుదయ ప్రజాస్వామ్య వాదులంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు జివిఎస్.వర్మ, యుటిఎఫ్ నాయకులు బి.ధర్మరాజు, తానీషా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌ఐసి యూనియన్ నాయకుడు సతీష్

విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వైజ్ సిబిఒటిఐ ప్రాజెక్టు, సిహెచ్‌సి ఐసిటిసి సెంటర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మహారాణి కళాశాల, రాజరాజేశ్వరి ఐటిఐ కళాశాలల్లో విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహారాణి కళాశాల ప్రిన్సిపల్ టి.వీరయ్య చౌదరి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ పిఒ సిహెచ్.ఏసుబాబు, తాతాజీ, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాస్, వైజె ప్రాజెక్టు మేనేజర్ డి.రాజు, టిఐ ఔట్రీచ్ అండ్ పీర్ ఎడ్యుకేటర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్‌ఐవి టెస్టింగ్, ఆర్ట్ మెడిసిన్, టిబి ట్రీట్మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ఆయుష్మాన్ నమోదును వేగవంతం చేయండి

ప్రజాశక్తి - కాకినాడ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం జన్ ఆరోగ్య యోజన (పిఎమ్ జెఎవై)లో భాగంగా అర్హులైన వారందరినీ ఆయుష్మాన్ హెల్త్ కార్డులో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని నగర కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు ఆదేశించారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో గురువారం ఈ అంశంపై ఎఎన్ఎంలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాలంటీర్ల సహకారంతో ప్రతి ఇంటికి వెళ్లి అర్హులను గుర్తించి యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎంతో ప్రయోజనకరంగా ఉండే ఆయుష్మాన్ హెల్త్ కార్డులను అర్హులందరికీ అందేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. జిల్లా ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఆయుష్మాన్ హెల్త్ కార్డు వల్ల ఇతర రాష్ట్రాలలో కూడా వైద్య సేవలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ నవీన్, టీం లీడర్ హనుమకుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని కత్తిపూడి జాతీయ రహదారిపై గురువారం ప్రయాణీకులతో వెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో 5గురు తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కత్తిపూడి నుంచి ఎవి నగరం వెళ్తున్న ప్రయాణీకుల ఆటో స్థానిక పెట్రోల్ బంకు సమీపంలో విశాఖపట్నం వెళ్తున్న లారీ ఆటోను తప్పించే క్రమంలో ఢీకొట్టింది. ఈ ఆటోలో ప్రయాణిస్తున్న గంపల చంద్రరావు (65) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన క్షతగాత్రులు అరుగురిని అంబులెన్స్ వాహనంలో తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా, ఆసుపత్రి వద్ద పరిస్థితి విషమించడంతో దోని కామన్న (65) మృతి చెందింది. ఎస్‌ఐ ఆదినారాయణమూర్తి ఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోటు బోల్తా, నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఉప్పాడ సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు ఉధృతంగా ఉండడంతో రామన్నపాలెం తీరం వద్ద నిర్విస్తున్న హార్బర్ వద్ద రాకాశి గంగరాజు అనే మత్స్యకారుని బోటు హార్బర్ రాళ్లకు ఢీకొని ధ్వంసమైంది. నలుగురు గాయపడ్డారు. గురువారం ఉదయం వేటకు వెళ్లిన మత్స్యకారులు అమీనాబాద్ రేవుకు వస్తుండగా అలలు ఉధృతంగా ఉండడంతో అదుపు తప్పి హార్బర్ రాళ్లను ఢీకొట్టడంతో బోటు ధ్వంసమైంది. బోటులో ఉన్న మత్స్య సంపద సముద్రంలో కలిసిపోయింది. ఈ ప్రమాదంలో రూ.4 లక్షల వరకూ నష్టం జరిగిందని, బోటులో నలుగురు మత్స్యకారులు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. హార్బర్ నిర్మాణం కోసం వేసుకున్న పనుల వల్లే నిత్యం బోట్లు ప్రమాదాలకు గురవుతున్నాయని స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెస్టారెంట్లపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

రెస్టారెంట్లలో వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని రీజనల్ విజిలెన్స్ ఇన్‌ఫోర్స్ ఎస్‌పి ఎ.సురేష్‌బాబు హెచ్చరించారు. గురువారం రాజమహేంద్రవరంలో పలు రెస్టారెంట్లపై విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, రెవెన్యూ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జెఎన్ రోడ్డులోని బరిస్ హిల్ బార్ అండ్ రెస్టారెంట్‌లో సిగిరెట్లు అధిక ధరలకు అమ్మినందుకు, ప్రమాణికం కాని మెజర్స్ జార్‌లు కలిగి ఉన్నందుకు కేసులు నమోదు చేశామన్నారు. టి.నగర్ లోని కుమారి థియేటర్ సమీపంలోని నెల్లూరు మెస్‌లో డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్లను గుర్తించామని, హోటల్‌కు లైసెన్స్ లేకుండా నడుపుతున్నందుకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఎవి.అప్పారావు రోడ్డులోని శ్రీకృష్ణ కల్యాణి బి వెన్యూ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశామని చెప్పారు. రెస్టారెంట్లు, బార్ల పరిసరాలు, కిచెన్లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ తనిఖీల్లో డిఎస్‌పి ముత్యాల నాయుడు, కార్యాలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, గ్రాన్ వెంకటరాజు, జియాలజిస్ట్ శ్రీలక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, ఎస్ఐ జగన్మాధరెడ్డి, హెచ్‌సి జీవానందం, కానిస్టేబుల్ వలీ, లోవకుమార్, కిషోర్, వీరబాబు పాల్గొన్నారు.

గుండెపోటుతో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని నీలాద్రిరావుపేట గ్రామ శివారున బుధవారం అర్ధరాత్రి లారీ డ్రైవర్ గుండె పోటుతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎన్‌టిఆర్ జిల్లా కోడూరు మండలం, కుంటముక్కల గ్రామానికి చెందిన సాహూల గోపి(55) విజయవాడ నుండి టైల్స్ లోడ్‌తో వెళ్తుండగా జెడ్ రాగంపేట శివారుకు వచ్చేసరికి, గుండెనొప్పి వస్తుంది అని లారీ పక్కకు తీసి కూలిపోయాడు. వెంటనే క్లీనర్ మరొక డ్రైవర్ దగ్గర్లో ఉన్న ఆదిత్య ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని లారీలోనే ఉంచి బంధువులకు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించినట్లు రోడ్డు సేఫ్టీ డ్రైవర్ సతీష్ తెలిపారు.

తాడిపర్తులో 200 మందిపై కేసులు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని తాడిపర్తులో 144 సెక్షన్‌ను ఉల్లంఘించి, రోడ్డును దిగ్బంధించిన రెండు సామాజిక తరగతులకు చెందిన 200 మందిపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ కె.రామారావు తెలిపారు. ఒక గ్రూపునకు చెందిన 100 మంది మహిళలు, పురుషులపై మరో గ్రూపునకు చెందిన 100 మంది మహిళలు, పురుషులపై పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామన్నారు. ఇటీవల తాడిపర్తులో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఒక విగ్రహం విషయమై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ, రెండు గ్రూపులకు చెందిన వారు నిబంధనలు ఉల్లంఘించి, రోడ్డును దిగ్బంధించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించారని తెలిపారు. ఎవరైనా చట్టానికి లోబడి ఉండాలని, చట్టాన్ని అతిక్రమిస్తే తగిన శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. గ్రామంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున నలుగురు లేదా అంతకన్నా ఎక్కువమంది గుమిగూడరాదని, రోడ్లపైకి చేరినా, కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కొవ్వూరు ఆర్‌డిఒ కోర్టులో 107 సెక్షన్‌ను ఉల్లంఘించినందుకు కూడా తగిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని, ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఆయన సూచించారు.

సామర్లకోటలో బార్ సీజ్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న అశ్విని బార్ను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు. బార్ నిర్వాహకులు నోకర్ మామ అనుమతి తీసుకోకుండా బార్ నిర్వహిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులతో అక్టోబర్ 22న శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ అసిస్టెంట్ కమిషనర్ నిర్వహించిన దాడులు చేశారు. ఈ నేపథ్యంలో అనుమతి లేకుండా బార్ నిర్వహిస్తుండడంతో రూ.11 లక్షలు జరిమానా చెల్లించాలని ఇటీవల సామర్లకోట ఎమ్మెల్ డిపో మేనేజర్ ఎస్‌కెవి.ప్రసాద్ రావు బార్ నిర్వాహకులకు నోటీస్ ఇచ్చారు. ఆ నోటీసును పట్టించుకోకపోవడంతో బుధవారం రాత్రి ఎక్సైజ్ అధికారులు బార్‌కు తాళాలు వేసి సీజ్ చేశారు. గురువారం సాయంత్రం ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

పంట నష్టం లేకుండా చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయ పంటలు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులను అప్రమత్తం చేయాలని జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో గురువారం జడ్‌పి ఏడు స్థాయి సంఘాల సమావేశాలు ఆయా సంఘాల చైర్‌పర్సన్ల అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశాలకు ఆయా స్థాయీ సంఘాలలో సభ్యులైన జడ్‌పిటిసి సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, జిల్లా అధికారులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశాలలో పలు అంశాలను చర్చించి ఆమోదించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల వివిధ అభివృద్ధి పథకాలపై సమీక్ష నిర్వహించి ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, జగనన్న స్వచ్ఛ సంకల్పం, జాతీయ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలలో ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జడ్‌పి చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తుపాన్ కారణంగా పంటలు దెబ్బ తినకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు అప్రమత్తతతో వ్యవహరించి గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులు, పంచాయతీరాజ్, వ్యవసాయం, విద్యా సంక్షేమం తదితర అంశాలపై చర్చించి, సభ్యులు తీర్మానాలు చేశారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలుచేయనున్నట్లు వేణుగోపాలరావు తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డి, ఆయా జిల్లాల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




జడ్‌పి స్థాయి సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వేణుగోపాలరావు

యానాం వార్తలు

మద్దింశెట్టి సత్యానందంకి నివాళి

ప్రజాశక్తి - యానాం

వేయిరగ సేవలందించిన మద్దింశెట్టి సత్యానందం వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దింశెట్టి జియ్యన్న, కొల్లు ప్రసాద్, ముత్యాల బోస్, రాజు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కమిషనర్, ఇతరులు

'యువగళం' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నియోజకవర్గంలో ప్రవేశిస్తున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంత లక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. గురువారం వలసపాకలలోని తమ నివాసం వద్ద టిడిపి నాయకులతో కలిసి వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం కరప మండలం గురజానపల్లి వద్ద ప్రవేశించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు సర్పవరం జంక్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కాళ్ల శ్రీను, పిల్లి విజయ్ గోపాల్, పెంకే వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలో వ్యాపారపుంత, చింతల దొడ్డి ప్రాంతాల్లో సిమెంట్ డ్రయిన్ నిర్మాణానికి గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కసకాల మహాలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ పెద్దాపురం పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ముప్పన శ్యామలాంబ, మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర, డిఇఇ ఆదినారాయణ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు గోకేడ అప్పారావు, వైసిపి పట్టణ అధ్యక్షులు కాపుగంటి కామేశ్వరరావు, సొసైటీ ప్రెసిడెంట్ ముప్పన వీర్రాజు, కో ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ పాల్గొన్నారు.

దివిలి కిడ్స్ కళాశాలకు అటానమస్ గుర్తింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ గుర్తింపు లభించింది. గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల చైర్మన్ బేలిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో దివిలి గ్రామంలో 2008వ సంవత్సరంలో ఈ కళాశాలను స్థాపించామన్నారు. నాటి నుంచి ఈ కళాశాల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ కళాశాల విజయపథాన నడుస్తుందని తెలిపారు. కళాశాలకు నాక్ 'ఎ' గ్రేడ్ గుర్తింపుతోపాటు ఈ ఏడాది అటానమస్ గుర్తింపు కూడా లభించిందన్నారు. 2024-25 నుంచి 2033-34 వరకు పదేళ్లపాటు ఈ అటానమస్ గుర్తింపు ఉంటుందన్నారు. ఇంతటి విజయానికి సహకరించిన ప్రిన్సిపల్, ఇఒ, ఎఒ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ బి.గిరిధర్, వైస్ ప్రిన్సిపల్ సర్వారామేశ్వరుడు, హెచ్‌ఒడిలు వి.వీరేంద్ర, పివివి.రమణ, ఇ.అచ్చారావు, ఎస్ఎస్.మణికంఠ, ఎస్.శ్యాం బాబు, జివి ప్రసాద్ రెడ్డి, కుమార్ రెడ్డి, సుబ్బారావు, పెదకాపు పాల్గొన్నారు.



విద్యార్థులకు వివరిస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు

అన్నవరం మెయిన్‌రోడ్డు సుందరీకరణ

ప్రజాశక్తి - అన్నవరం

ఎస్ఆర్ నిధులతో అన్నవరం మెయిన్ రోడ్డును సుందరీకరణ చేస్తున్నట్లు ఎంఎల్‌ఎ పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ అన్నారు. సర్పంచ్ ఎస్.కుమార్ రాజా ఆధ్వర్యంలో గురువారం మెయిన్ రోడ్డులోని సెంట్రల్ డివైడర్‌పై నూతనంగా సిమెంట్ కుండీలు ఏర్పాటు చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్‌తో కలిసి ఎంఎల్‌ఎ మొక్కలను నాటారు. దేవస్థానం ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌కి సత్యదేవుని లోగోలతో కూడిన కటౌట్‌లను ఏర్పాటు చేయడంతో మెయిన్ రోడ్డు మరింత సుందరంగా కన్పిస్తుందని సర్పంచ్ ఎస్.కుమార్ రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు దారా వెంకటరమణ, ఉపసర్పంచ్ బొచ్చేలి వెంకన్నబాబు, వార్డు సభ్యులు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న ఎంఎల్‌ఎ పర్వత

మొక్కుబడిగా కౌన్సిల్ సమావేశం

-అజెండాపై చర్చ లేదు.. సమస్యల ప్రస్తావన లేదు
కేవలం 16 నిమిషాలకే ముగింపు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మొక్కుబడిగా సాగింది. అజెండాలో 17 అంశాలను పొందుపర్చినా వాటిపై చర్చ లేకుండానే ఆమోదం తెలిపి, కేవలం 16 నిమిషాల్లోనే కౌన్సిల్ సమావేశాన్ని ముగించడం విశేషం. సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన గురువారం ఉదయం 11.20 గంటలకు ప్రారంభం అయ్యింది. నిర్ణీత సమయానికి 20 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైన సమావేశం కేవలం 16 నిమిషాల్లోనే ముగించడం స్వపక్షమే ముక్కున వేలేసుకోవాల్సిన పరిస్థితి కల్పించింది. సమావేశం ప్రారంభం అయినా వెంటనే పట్టణంలో నెలకున్న సమస్యలపై చర్చించేందుకు జీరో అవర్‌ను ఇవ్వాలని వైసిపి కౌన్సిలర్ పెండ్యాల నాగలక్ష్మి కోరారు. అయితే ఇందుకు చైర్‌పర్సన్ తిరస్కరించారు. ఒక్కరోజు వ్యవధిలోనే షాడో సమావేశం నిర్వహించామని, ఏమైనా సమస్యలు ఉంటే తన చాంబర్‌లో మాట్లాడుకుందామని చెప్పడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. సిఎం జగన్ పర్యటన సందర్భంగా అయిన ఖర్చులను మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి చెల్లించడాన్ని వైసిపి కౌన్సిలర్ కరణం రాజకుమార్, టిడిపి కౌన్సిలర్ బలుసు వాసు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత నెలలో వాయిదా వేసిన అంశాన్ని మరలా ఎందుకు ఆమోదిస్తున్నారో వివరణ ఇవ్వాలని వారు నిలదీశారు. వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, సీనియర్ కౌన్సిలర్ అవాల లక్ష్మీనారాయణ, సేపేని సురేష్, జట్లా మోహన్ తదితరులు మాట్లాడుతూ గత నెలలో కొన్ని సందేహాల వల్ల కొన్ని అంశాలను వాయిదా వేశామని, ఆ అనుమానాలను అధికారులు నివృత్తి చేయడంతో ఆమోదిస్తున్నామని చెప్పారు. సిఎం పర్యటన ఖర్చుల అంశంపై స్వపక్షం, విపక్షం అన్న తేడా లేకుండా కౌన్సిలర్ల మధ్య వాద నిమిషాలపాటు వాదులాడుకున్నారు. కేసులు పోటుచేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే చైర్‌పర్సన్ సిఎం పర్యటన ఖర్చులు ఆమోదంపై చేతులు ఎత్తాలని సూచించారు. దీంతో మెజార్టీ సభ్యులు నిర్ణయం మేరకు ఆ ఖర్చుల అంశాన్ని ఆమోదించినట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. టిడిపి కౌన్సిలర్ బలుసు వాసు, వైసిపి కౌన్సిలర్ కరణం రాజకుమార్‌లు ఖర్చుల ఆమోదంపై వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలోనే అజెండాలోని మిగిలిన 16 అంశాలను ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదిస్తున్నట్లు వైస్ చైర్మన్ మోజెస్ ప్రకటించి సమావేశ హాలు నుంచి బయటకు వెళ్లిపోయారు. అజెండాను ఏకపక్షంగా ఆమోదించడం పట్ల టిడిపి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కౌన్సిలర్ బలుసు వాసు అన్నారు. మొత్తంగా ప్రజా సమస్యల ప్రస్తావన, అజెండాలో 17 అంశాలపై ఎటువంటి చర్చ లేకుండానే సాధారణ కౌన్సిల్ సమావేశం 16 నిమిషాల్లో మిగిసిపోవడం పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకునేలా చేసింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి.రామారావు, మేనేజర్ సీరెడ్డి అచ్యుతరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌన్సిలర్లు, (ఇన్‌సెట్లో) చైర్‌పర్సన్

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No. 107/2023

కక్షిదారులు:
కొట్టు వెంకటలక్ష్మి -పిటీషనరు
మరియు
కొట్టు వెంకటరాజు -రెస్పాండెంటు

రెస్పాండెంటు: కొట్టు వెంకటరాజు, తండ్రి: రాఘవరాజు, 40 సం॥, కాలిగాం: లేదు, ఇంటి నెం. 3-252, మాధవపట్నం గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జి.సి.జె. పరిధి.

పై నెంబర్ పిటీషనులో రెస్పాండెంటు కోర్టు వారు పంపిన పిటిషను నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు రెస్పాండెంటు ది. 18-12-2023వ తేదీనాడు ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తగిన సంజాయిషీ ఇవ్వవలెను. లేని యెడల మీ పరోక్ష ముందు సదరు పిటీషను గ్రంధును విచార్య చేసి తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
మంగిపూడి సూర్యనారాయణమూర్తి
అడ్వకేట్ & నోటరీ పబ్లిక్
పెద్దాపురం పెద్దాపురం-533437
29-11-2023 సెల్:9246690079

జాబిల్లి వీక్షణంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేటలోని ఎపిటి సైన్స్ సెంటర్‌లో గురువారం విద్యార్థులకు జాబిల్లి వీక్షణంపై ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రుడికి, భూమికి మధ్య దూరం, భూమి చుట్టూ చంద్రుడు తిరగడం వల్ల కలిగే ఉపయోగాలు, చంద్రునిపై పడిన కాంతి పరావర్తనం ద్వారా భూమికి చేరడం, చేరడానికి పట్టే సమయం, చంద్రయాన్ 3 దక్షిణ ధ్రువం మీద దిగడానికి గల కారణం, చంద్రగ్రహణం, సూర్యగ్రహణంపై ప్రజల్లో ఉన్న అపోహలు వంటి అంశాలపై సెంటర్ నిర్వాహకులు బుద్ధ శ్రీనివాస్ అవగాహన కల్పించారు.

ఘనంగా కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల ప్రసాద్, సుబ్బలక్ష్మి దంపతులు, చేనావలి సత్యనారాయణ, రామలక్ష్మి దంపతులు పీటలపై కూర్చొని స్వామి కళ్యాణ కార్యక్రమాన్ని వేదమంత్రాలు, వాయిద్యాల మధ్య నిర్వహించారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదం

ప్రజాశక్తి - కాజులూరు

మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదం చేస్తాయని మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు వరద శేషారావు అన్నారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆస్థానమందలిలో ఉన్న అష్ట సోమేశ్వరాలయంలో తూర్పున కోలంక గ్రామంలో వెలసిన ఉమా సోమేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వి.వెంకట నాగేశ్వరరావు, వి.వెంకటరమణమూర్తి, వి.వెంకన్న, వి.రామలక్ష్మి భవాని, వి. చిన్నమంటం, బి.నారాయణ, పి. సూర్యనారాయణ, బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి కాకినాడ విద్యార్థి

ప్రజాశక్తి - కాకినాడ

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు కాకినాడ విద్యార్థి ఎంపికయ్యాడు. నవంబర్ 29, 30 తేదీలలో గుంటూరు జిల్లాలోని కెఎల్ యూనివర్సిటీలో జరిగిన రాష్ట్ర స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో గోదారిగుంట మదర్ థెరిస్సా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.బిందు రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది.

186 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలోని పల్లంకుర్రు పంచాయతీ శివారు మొల్లేటి మొగ కొత్తపాలెంలో గురువారం ముమ్మిడివరం ఎస్ఈబి ఎస్ఐ సిహెచ్.రాజేష్, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 186 ఎన్‌డిపిఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సంగాని సూరిబాబును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. అక్రమ మద్యం కలిగి ఉన్నా, అమ్మినా కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఒక నెలలో రూ.1.40 లక్షల జరిమానా

జగ్గంపేట రూరల్ : జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక నెల లో రూ.1.40 లక్షల జరిమానా విధించినట్లు ఎస్ఐ నాగార్జున రాజు తెలిపారు. నవంబర్ నెలకు సంబంధించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో మద్యం సేవించి వాహనం నడిపిన 15 మందిని పెద్దాపురం కోర్టు లో హాజరు పర్చగా వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు చెప్పారు. ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

ముద్దాయికి రూ.30 వేలు జరిమానా

సామర్లకోట రూరల్ : పలు సారాయి కేసుల్లో ముద్దాయిగా ఉన్న సామర్లకోటకు చెందిన గుబ్బల చిన్నికి రూ.30 వేలు జరిమానా వసూలు చేసినట్లు కాకినాడ నార్త్ స్టేషన్ ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ కె.రామ మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అనేకమార్లు సారాయి కేసుల్లో పట్టుబడిన ఆమెను బైండోవర్ చేసినా ప్రవర్తనలో మార్పు లేదన్నారు. దీంతో ఆమె నుంచి రూ.30 వేలు జరిమానాను వసూలు చేసినట్లు తెలిపారు.

స్మార్ట్ సిటీ పనులు వేగవంతానికి ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ నాగ నరసింహారావు

ప్రజాశక్తి - కాకినాడ

వివిధ దశల్లో ఉన్న స్మార్ట్ సిటీ పనులన్నీ వేగవంతం చేయాలని కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ సిఇఒ, ఎండి, నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు అధికారులను ఆదేశించారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో గురువారం స్మార్ట్ సిటీ అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ దశల్లో ఉన్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించారు. కన్వర్షన్ స్టేడియం, సైన్స్ సెంటర్, కళాక్షేత్రం, స్కేటింగ్ రింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసే సాధ్యమైనంత త్వరలో వినియోగంలోకి తేవాలన్నారు. త్వరలో సిఎం పర్యటన ఉందని, కావున పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఇ వెంకటరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భీమేశ్వరుని ఆలయంలో ట్రిబ్యునల్ జడ్జి పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కువరారామ భీమేశ్వర ఆలయంలో ఎపి ఎండోమెంట్ ట్రిబ్యునల్ జడ్జి హరినాథ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కుటుంబ సమేతంగా భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న హరినాథ్ దంపతులకు ఆలయ ఇఒ సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఆలయ పండితులుపూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నంది మండపంలో వేద పండితులు జడ్జి దంపతులను ఘనంగా సత్కరించి ఆశీర్వచనం అందించారు.



పూజలు చేస్తున్న ట్రిబ్యునల్ జడ్జి దంపతులు

బిసివై కరపత్రాల పంపిణీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న శివకుమార్

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని లచ్చి రెడ్డిపాలెం గ్రామంలో బిసివై పార్టీ నాయకులు గొంప శివకుమార్ యాదవ్ గురువారం స్థానిక నాయకులతో కలిసి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బిసివై పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిన అప్పారావు, నైనాల రఘు దేవర శీను, స్థానికులు తదితరులు ఉన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

మామిడిశెట్టి సురేష్, S/o. మామిడిశెట్టి ముత్యాలరావు, 4-75, మట్లపర్తివారి పాలెం, ముంగంద పంచాయతీ, పి.గన్నవరం మండలం పాస్‌పోర్టు నెంబర్ R7192407 పాస్‌పోర్టు జిరాక్స్ కోసం ది. 23-11-2023న అనగా గురువారం ఉదయం 11 గంటలకు వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున నా పాస్‌పోర్టు దొరికిన యెడల ఈ నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించగలరు.
ఫోన్: 8008329835

CHANGE OF NAME

I, EUNICE GOLLAMANDALA W/o. Justin John Kota, D.No. 1-31, Sakhinetipalli Lanka, Sakhinetipalli Mandal, Dr.B.R.Ambedkar Konaseema Dist, A.P. I have changed my name from EUNICE JUSTIN KOTA (Old name) to EUNICE GOLLAMANDALA (New name) hence after all my documents and correspondence will be countinue with my new name EUNICE GOLLAMANDALA W/o. Justin John Kota.

డిగ్రీ సర్టిఫికెట్లు పోయినవి

పుల్ల సోమసుందర శ్రీనివాస్, డో.నెం. 81-01-15/2, కాంచన నగర్, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాయొక్క Folio No. F860436, Dt. 2008, రిజిస్ట్రేషన్ నెం. 22001106032 నెంబర్లు గల ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్, T.C., Migrition సర్టిఫికెట్లు ది. 20-11-2023వ తేదీన నా ఇంటి నుండి అనగా జె.ఎన్.రోడ్డు నుండి మంగళవారపుపేట వద్ద గల ఫర్నీచర్ షాపు వద్దకి నా బైక్‌పై వెళుతు గల పాకెట్ కవరులో పెట్టుకొని వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.
పుల్ల సోమసుందర శ్రీనివాస్
షాపు నెం. 35-14-4, మంగళవారపుపేట
రాజమండ్రి, సెల్: 7730004555

డాక్యుమెంటు పోయినది

నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణ కాపుదస్తులు దొడ్డి గంగాభవాని మరియు దొడ్డి సన్యాసిరావు గార్లకు చెందిన డి. 26-09-1981న నిడదవోలు సబ్ రిజిష్ట్రర్ రిజిష్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం. 5620/1981 ఒరిజినల్ గిఫ్ట్ దస్తావేజు నిడదవోలు జిరాక్స్ తీయించుకుని ఇంటికి వెళ్ళుచుండగా దారి మార్గంలో 20-11-2023వ తారీఖున పోయినది. దొరికినవారు ఈ క్రింది వారికి అందజేయవలసినదిగా కోరుచున్నాము.
దొడ్డి గంగాభవాని
మరియు
దొడ్డి సన్యాసిరావు
ఫోన్: 9640890519

ప్రకటన

మా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి వాస్తవ్యులు గుద్దాటి కాంతారావు కుమార్తె గుద్దాటి తేజశ్విని గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింటు తాలూకా ఆస్థి సంబంధించిన లింక్ దస్తావేజు అనగా ది. 20-03-2017వ (దస్తావేజు నెం. 845/17) చిక్కాల సూర్యవతి పేర్న చిక్కాల శ్రీనివాసరావు వగైరాలు సెటిల్‌మెంట్ దస్తావేజు దఖలు పరిన ఒరిజినల్ దస్తావేజును ది. 01-11-2023న మధ్యాహ్నం సుమారు 01.00 గం॥లకు జిరాక్స్ తీయు నిమిత్తం నేను మా నాన్నగారు మోటారు సైకిల్‌పై గండేపల్లి గ్రామంలో శింగరంపాలెం రోడ్డులో గల జిరాక్స్ సెంటర్ నుండి వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. సదరు విషయం మాకు బ్యాంక్ లోను నిమిత్తం ది. 24-11-2023న దస్తావేజులు చూడగా అందులో లేవు. పై ఉదహరించిన దస్తావేజు కనబడుటలేదు. ఎంత వెతికినప్పటికీ వాటి జాడ తెలియరాలేదు. ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింటుకి గాని, మాకు గాని అందచేసినచో తగిన బహుమానం యివ్వబడును. సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరైనా అక్రమ పద్ధతికి ఉపయోగిస్తే వారిపై తగు చర్య తీసుకోబడును అని తెలియజేయడమైనది.
26-11-2023
P.L.N.PRASAD
P.DHAKSHINA MURTHY
Advocates, Seshaimetta
Rajamahendravaram
Cell: 9849587025

మహారాజశ్రీ 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు స్పెషల్ మొబైల్ మెజిస్ట్రేట్ వారి కోర్టు, కాకినాడ
I.A. No. 111/2022
O.S. No. 626/2022

Between:
1. పసల నాగేశ్వరరావు
2. పసల గోవిందు -వాదులు
AND
కామాని రామలింగేశ్వరరావు -ప్రతివాది

టు: ప్రతివాది:
కామాని రామలింగేశ్వరరావు, తండ్రి: వీరభద్రరావు, డోర్ నెం. 3-139, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు I.A. No. 111/2022 in O.S. No. 626/2022 దావాలో వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీపైన దావాలు చేసిన దావాలో మీకు కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు I.A. No. 111/2022 in O.S. No. 626/2022 దివి. 15-12-2023వ తేదీన వాయిదా ఉంది. కావున మీరు పై తేదీన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై తగు పరోక్షమున తీర్మానము చేయబడును ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
గుణ్ణం రవికుమార్, అడ్వకేట్
కాకినాడ మెయిన్‌రోడ్డు, సామర్లకోట
01-12-2023 సెల్: 9676804050